**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 03.04.2026** **సమయం : 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలో న్యాయమూర్తిపై జరిగిన వేధింపుల పై దర్యాప్తు కు సీబీఐకి అప్పగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.
2. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేందుకు సన్నద్ధంగా ఉండాలని రాజనాథ్ సింగ్ అన్నారు.
3. కేరళలో ఎన్నికల ప్రచారం ముగియడానికి కేవలం ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, ప్రధాన పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.
4. ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో, గత రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు - కోల్‌కతా నైట్ రైడర్స్ ను 65 పరుగుల తేడాతో ఓడించింది.

…………………………………………………..

## WB-CBI INVESTIGATION

పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలో న్యాయమూర్తిపై జరిగిన వేధింపుల పై దర్యాప్తు కు సీబీఐకి అప్పగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ సి ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 6వ తేదీన ఈ సి తమ ప్రాథమిక నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తుంది ఇదిలా ఉండగా, మాల్డాలోని కలియాచక్‌లో న్యాయాధికారులను బెదిరించి, దాడి చేసిన ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీవ్ర అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ వర్గాల సమాచారం ప్రకారం,

అత్యవసర వర్చువల్ సమావేశంలో ఆయన రాష్ట్ర ఉన్నత పరిపాలనా, పోలీసు అధికారులకు హెచ్చరించారు . కొన్ని గంటలపాటు జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), ప్రధాన ఎన్నికల అధికారి, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌తో పాటు జిల్లా మేజిస్ట్రేట్లు, సూపరింటెండెంట్లు హాజరయ్యారు.
గంటల తరబడి అలజడి కొనసాగుతున్నప్పటికీ, సంఘటనా స్థలంలో ఏ ఉన్నతాధికారులు లేకపోవడం పట్ల జ్ఞానేష్ కుమార్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముందుగానే నివారణ చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు.

......NSD

**NEW RAJNATH-IGOM MEETING**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న న్యూఢిల్లీలో అనధికార మంత్రుల బృందం (ఐజీఓఎం) రెండవ సమావేశానికి అధ్యక్షత వహించారు. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అందుకు అనుగుణంగా స్పందించాల్సిన ఆవశ్యకత ను రాజనాథ్ సింగ్ ఐజిఓఎం కు తెలిపినట్లు సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో, ఏడుగురు కార్యదర్శుల సాధికార బృందాలు పరిస్థితిని ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యల గురించి ఐజీఓఎంకు వివరించాయి. వస్త్రాలు, ప్యాకేజింగ్ , ఫార్మాస్యూటికల్స్ వంటి అనుబంధ రంగాలపై వ్యయ ఒత్తిళ్లను తగ్గించడం , దేశంలో సరఫరా స్థిరత్వాన్ని సులభతరం చేయడం వంటి చర్యలతో పాటు భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్న పెట్టుబడిదారులకు అవసరమైన స్పష్టతను ఇస్తున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎల్పీజీ పంపిణీ కేంద్రాలలో సరఫరా నిలిచిపోయినట్లు ఎటువంటి నివేదికలు అందలేదని గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల పంపిణీ సాధారణ షెడ్యూల్ ప్రకారం కొనసాగుతోందని ఐజీఓఎంకు తెలిపింది. వాణిజ్య ఎల్‌పిజిపై ఆధారపడిన పారిశ్రామలకు సరపరా సక్రమంగా జరుగుతోందని తెలిపింది భయాందోళనలతో కొనుగోళ్లు చేయడం వల్ల పెరిగిన డిమాండ్‌ను తీర్చడానికి, వినియోగదారులకు ఎలాంటి కొరత లేకుండా

చూసేందుకు రోజుకు ఎల్‌పిజి డెలివరీల సంఖ్యను గణనీయంగా పెంచినట్లు వివరించారు. ఈ సందర్భంగా తదుపరి తీసుకోవల్సిన చర్యల గురించి కూడా చర్చించారు.

ఈ సమావేశానికి సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హాజరయ్యారు.

......NSD

**PM DENIS MANTUROV**

భారత్ లో పర్యటిస్తున్న రష్యా మొదటి ఉప ప్రధాన మంత్రి డెనిస్ మాంటురోవ్, నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు . ఈ సంధర్భంగా వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్యం, ఎరువులు, కనెక్టివిటీ, ప్రజల మధ్య సంబంధాలతో పాటు పరస్పర ప్రయోజనకరమైన వివిధ రంగాలలో సాధించిన పురోగతి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోది కి మాంటురోవ్ వివరించారు. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశంలో విజయవంతంగా పర్యటించిన విషయాన్ని నరేంద్ర మోదీ గుర్తుచేసుకున్నారు. భారత్-రష్యా ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, వార్షిక శిఖరాగ్ర సమావేశం నుండి వెలువడిన ఫలితాలను అమలు చేయడానికి ఇరుపక్షాలు చేస్తున్న నిరంతర ప్రయత్నాల పట్ల మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు.

......NSD

**JAISHANKAR MANTUROV**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, రష్యా తొలి ఉప ప్రధాని డెన్నిస్ మాంటురోవ్‌లు నిన్న ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో పశ్చిమ ఆసియాలోని సంఘర్షణతో సహా ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వాణిజ్యం, పరిశ్రమ, ఇంధనం,

ఎరువులు, కనెక్టివిటీ, మొబిలిటీ వంటి రంగాలపై దృష్టి సారించి భారత్-రష్యా ద్వైపాక్షిక సహకారం గురించి  చర్చించారు. సాంకేతికత, ఆవిష్కరణలు, కీలక ఖనిజాల్లోని కొత్త అవకాశాల గురించి కూడా చర్చించినట్లు జై శంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు.

......NSD

## PM- SELF ENUNERATION

2027 జనాభా గణన (సెన్సస్) కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోది  స్వీయ వివరాల నమోదు (Self-enumeration) ప్రక్రియను పూర్తి చేశారు. డిజిటల్ మాధ్యమం ద్వారా జనాబా సమాచారాన్ని సేకరించడం ఇదే తొలిసారి అని ప్రధాన మంత్రి  ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. స్వీయ వివరాల నమోదు ప్రక్రియలో  దేశ ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునేలా సాధికారతను కల్పిస్తుందని  తెలిపారు. పౌరులందరూ తమ కుటుంబ వివరాలను .స్వయంగా నమోదు చేసుకోవాలని, జన గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని ప్రధాన మంత్రి  ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

......NSD

## UNIFIL

United Nations Interim Force Lebanon యూనిఫిల్ (UNIFIL) లో మోహరించిన ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై  జరిగిన ఇటీవలి దాడులను భారత్  ఖండించింది వారి భద్రతను కాపాడాలని పిలుపునిచ్చింది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణకు అతిపెద్ద సంఖ్యలో సుదీర్ఘకాలంగా  సేవలందిస్తున్న దేశాలలో భారత్ ఒకటని  శాంతి పరిరక్షకులపై జరిగే నేరాలకు జవాబుదారీతనం ఉండాలని భారత్ కోరుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో మీడియాకు తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ శాంతి పరిరక్షక మిషన్లలో భాగంగా యూనిఫిల్‌లో 600 మంది భారతీయ సైనికులు ఉన్నారని, వీరు ప్రపంచ శాంతి, భద్రత కోసం గణనీయమైన కృషి చేశారని జైస్వాల్  చెప్పారు.

బైట్ ..........

......NSD

## KERALAM-CAMPAIGNING

కేరళా లో ఎన్నికల ప్రచారం ముగియడానికి కేవలం ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉండగా, కేరళంలోని మొత్తం 140 నియోజకవర్గాల్లోని అభ్యర్థులు ఓటర్ ల మద్దతు కొరకు వ్యూహాలను రచిస్తూ, తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. అన్ని ప్రధాన కూటములు తమ ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేయడంతో కేరళలో ప్రచారము మరింత ఊపు అంధుకుంది అంతకుముందు ఎన్డీఏ మేనిఫెస్టోను విడుదల చేయగా, నిన్న యూడీఎఫ్, ఎల్డీఎఫ్ రెండూ తమ మేనిఫెస్టోలను ఆవిష్కరించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం వేడేక్కింది. ఎన్డీఏ ప్రచారంలో భాగంగా, సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్ర మంత్రి జే.పీ. నడ్డా ఇతర జాతీయ నాయకులతో కలిసి ఈరోజు తిరువనంతపురానికి రానున్నారు. మరోవైపు, సీనియర్ బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ బీజేపీ అభ్యర్థికి మద్దతుగా అరువిక్కరలో జరిగే రోడ్‌షోలో పాల్గొంటారు. ఎల్డీఎఫ్ తరఫున, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ ,వామనపురం నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలకు హాజరవుతారు.
తిరువనంతపురంలో ఎల్‌డిఎఫ్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వం కూడా పాల్గొంటారు. యుడిఎఫ్ తరఫున, తిరువనంతపురంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు దీపేందర్ సింగ్ హుడా ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటారు.

......NSD

## PUDUCHERRY-PM VISIT

ప్రధానమంత్రి, సీనియర్ బీజేపీ నాయకుడు నరేంద్ర మోదీ పుదుచ్చేరి లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఈ రోజు మధ్యాహ్నం అక్కడికి చేరుకుంటారు. ప్రధాన మంత్రి రోడ్‌షో నిర్వహించి, పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు

......NSD

**MORN. IPL**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో, నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు - కోల్‌కతా నైట్ రైడర్స్ ను 65 పరుగుల తేడాతో ఓడించింది. 227 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ కేవలం 16 ఓవర్లలోనే 161 పరుగులకే ఆలౌట్ అయింది. ఈరోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ - పంజాబ్ కింగ్స్ తో తలపడుతుంది.

**GOYAL - WTO MINISTERIAL CONFERENCE**

మార్చి 26 నుండి 29 వరకు కెమెరూన్‌లోని యావుండేలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ స్థాయి సమావేశ ఫలితాలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ మీడియాకు వివరించారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... WTO సంస్కరణలు, మత్స్యకార సబ్సిడీలు, పెట్టుబడుల సరళీకరణ, ఈ-కామర్స్, వ్యవసాయం వంటి కీలక అంశాలపై నాలుగు రోజుల సదస్సులో సుదీర్ఘ చర్చలు జరిగినట్లు తెలిపారు.

......NSD

**S N DAS::SUSHMA NP-I**

**02.04.2026**

**WB-CBI INVESTIGATION**

Election Commission has decided to entrust the investigation to the CBI in connection with the incident of harassment of a judges in Malda district of West Bengal. The decision has been taken in compliance with the directive of the Supreme Court. They will submit their preliminary report to the apex court on 6th April.

Meanwhile, Chief Election Commissioner Gyanesh Kumar has expressed strong displeasure and anguish over the law-and-order situation in the state following the incident in Kaliachak, Malda, where judicial officers were intimidated and attacked. According to Commission sources, he delivered a stern warning to the state's top administrative and police officials during an emergency virtual meeting today. The meeting, which lasted for several hours, was attended by the Chief Secretary, the Director General of Police (DGP), the Chief Electoral Officer, the Commissioner of Kolkata Police, as well as all District Magistrates and Superintendents of Police. The CEC made it clear that recurrences of such incidents will draw strict action against the responsible officials, stressing that mere transfers do not constitute punishment. He also questioned the role of the Malda District Magistrate and Superintendent of Police, expressing strong dissatisfaction that no senior officials were present at the scene despite unrest continuing for hours. He further asked the state DGP why preventive measures had not been taken in advance.

Meanwhile, Mohammad Gulam Ali Ansari, Principal Secretary of the Urban Development Department, has been appointed Commissioner of the Malda Division. The Commission has also taken a tough stance on providing security. It has directed that security should only be provided when genuinely necessary. Commission said that security will be withdrawn immediately from the leaders against whom non-bailable warrants are pending . At the same time, the Commission has ordered that the security of judicial officers be strengthened. If required, additional protection or safe shelters must also be arranged for them and their

families, according to sources in the Chief Electoral Officer's office.

**<><>SANDIPON/AVIRUP/KOLKATA/MAIL/0055 HRS**

**GAURAV EP-I**

**02.04.2026**

**PM DENIS MANTUROV**

First Deputy Prime Minister of Russia, Denis Manturov, called on Prime Minister Narendra Modi in New Delhi today. During the meeting, Mr Manturov briefed the Prime Minister on the progress in various areas of mutually beneficial cooperation, including trade and economic partnership, fertilizers, connectivity and people-to-people ties. Mr Modi recalled the successful visit of Russian President Vladimir Putin to India in December last year for the 23rd India-Russia Annual Summit. Mr Modi expressed satisfaction at the sustained efforts being made by both sides towards implementation of the outcomes from the Annual Summit, aimed at further strengthening the India- Russia Special and Privileged Strategic Partnership.

**<><>BHANU/1943**

**S N DAS::SUSHMA NP-I**

**02.04.2026**

**JAISHANKAR MANTUROV**

External Affairs Minister Dr S Jaishankar and Russia's First DPM Dennis Manturov exchanged views on regional and global developments including the conflict in West Asia in a meeting in Delhi today. Dr Jaishankar said in a social media post that they had in-depth conversation

on India-Russia bilateral cooperation focusing on trade, industry, energy, fertilizers, connectivity and mobility. They also discussed new opportunities in technology, innovation and critical minerals.

**<><>SUPARNA/0110 HRS**

**S N DAS** **NP-I**
**02.04.2026**

**NEW RAJNATH-IGOM MEETING**

Defence Minister Rajnath Singh today chaired the second meeting of the Informal Group of Ministers (IGoM) in New Delhi. In a social media post, Mr Singh underlined the importance of Round-the-Clock monitoring of the situation and the need to respond in a calibrated manner to deal with any eventuality. The Minister informed that IGoM was apprised of the measures being taken by the Government in the wake of the ongoing West Asia conflict. **During the meeting, the seven Empowered Groups of Secretaries briefed the IGoM on the steps being taken to tackle the situation. The Defence Ministry said that the measures will reduce cost pressures on downstream sectors including textiles, packaging and pharmaceuticals, facilitate supply stability in the country and provide requisite clarity for investors contemplating investments in India. The IGoM was informed that there have been no reports of dry-out at LPG distributorships, and delivery of domestic LPG cylinders continues as per the normal schedule. The IGoM was apprised that industrial requirements dependent on commercial LPG are being met, with over 80 percent of pre-crisis supply levels being maintained to ensure continuity of operations.**

**It was informed that the number of LPG deliveries per day has been increased significantly to cater to the surge in demand caused by panic buying, ensuring that there is no shortage for consumers.** They also deliberated upon the next steps to be taken by the Government to mitigate any adverse impact arising due to the ongoing conflict.

The IGoM has been set up to monitor the evolving situation in West Asia. Information and Broadcasting Minister Ashwini Vaishnaw, External Affairs Minister Dr S Jaishankar, Health and Family Welfare Minister Jagat Prakash Nadda, Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri, Power Minister Manohar Lal, New and Renewable Energy Minister Pralhad Joshi, Science and Technology Minister Dr Jitendra Singh also attended the meeting.

**<><>BHANU/RISHU/0030 HRS**

**MK MP-II 03.04.2026**

**MORN. IPL**

In Indian Premiere League (IPL) cricket, Sunrisers Hyderabad (SRH) defeated Kolkata Knight Riders (KKR) by 65 runs at the Eden Gardens in Kolkata last night. Chasing a victory target of 227, KKR were bundled out for 161 in just 16 overs.

Earlier, put into bat, Hyderabad scored 226 for 8 in stipulated 20 overs. Heinrich Klaasen scored 52 off 35 for Hyderabad while Angkrish Raghuvanshi contributed 52 off 29 for Kolkata. Jaydev Unadkat picked up 3 wickets for Hyderabad while Blessing Muzarabani picked up 4 wickets for

Kolkata.

Nitish Kumar Reddy contributed 39 off 24 and picked up 2 wickets for Kolkata. Nitish was adjudged player of the match.

Today, Chennai Super Kings will take on Punjab Kings at M. A. Chidambaram Stadium in Chennai at 7.30 pm.

**<><><>NET/0450HRS**

**MK::CR MP-I 03.04.2026**

**PUDUCHERRY-PM VISIT**

Prime Minister and senior BJP leader Narendra Modi will arrive in Puducherry this afternoon to take part in election campaign.Our Correspondent reports that Mr Modi will hold a roadshow and address party workers and the public.

**(V/C- BIBIN S. NATH)**

***The Prime Minister will arrive in Puducherry airport around 4:15 pm. From there, the Prime Minister will proceed to Ajanta Signal junction, the starting point of the roadshow. The roadshow will pass through a stretch of about 1.2 kilometres in Anna salai and conclude near the Kamarajar statue. NDA leaders and candidates will accompany the Prime Minister. He will interact with party workers and supporters along the route, and urging them to support the NDA. Around 30,000 people are expected to participate in the event.Elaborate security arrangements have been put in place for Prime Minister's visit. Over 1,000 police personnel have been deployed, along with paramilitary forces brought in for election duty. Barricades have been erected along***

***the route for crowd management, and tree branches along the road show stretch have been trimmed to ensure clear movement. . Bibin S. Nath,  Akashvani News, Puducherry.***

**BIBIN S. NATH/ PUDUCHERRY/ MAIL/0516**

**MK::CR MP-I 03.04.2026**

**KERALAM-CAMPAIGNING**

With just five days remaining for the conclusion of the public campaign, candidates across all 140 constituencies in Keralam are intensifying their efforts and planning last minute strategies to strengthen their positions. Our correspondent has the details:

**(V/C-SMITHY M PALLURUTHY)**

"***The release of election manifestos by all major fronts has added momentum to campaign discussions in  Keralam.  Following the earlier release of the NDA manifesto, both the UDF and LDF unveiled their manifestos yesterday, heating up debates on campaign platforms across the state. As part of the NDA campaign, senior BJP leader and Union Minister J. P. Nadda will arrive in Thiruvananthapuram today, accompanied by other national leaders. Meanwhile, senior BJP leader Smriti Irani will participate in a roadshow at Aruvikkara in support of the BJP candidate. On the LDF side, CPM State Secretary M. V. Govindan will attend campaign events in the Vamanapuram constituency near Thiruvananthapuram. CPI State Secretary Binoy Viswam will also take part in campaign programmes for LDF candidates in Thiruvananthapuram. For the UDF, Congress Working Committee***

***member Deepender Singh Hooda will participate in campaign activities in Thiruvananthapuram. Senior Congress leader and Karnataka Deputy Chief Minister D. K. Shivakumar will attend UDF campaign in Vattiyoorkavu. Campaigning continues to gain intensity as all fronts make their final push ahead of polling day. Smithy M Palluruthy, Akashvani News, Thiruvananthapuram."***

**SMITHY M PALLURUTHY/ THIRUVANANTHAPURAM/ MAIL/**

**S0516HRS**

**GAURAV EP-I 02.04.2026**

**GOYAL - WTO MINISTERIAL CONFERENCE**

Union Commerce and Industry Minister Piyush Goyal today briefed the media on the outcomes of the 14th Ministerial Conference of the World Trade Organization (WTO) held in Yaoundé, Cameroon between 26th to 29th of the previous month. Addressing the media in New Delhi, Mr Goyal said that the four-day conference witnessed intensive deliberations on key global trade issues including WTO reforms, fisheries subsidies, investment facilitation for development, e-commerce, agriculture, and other developmental concerns. He informed that three key decisions were announced during the conference, including measures aimed at strengthening the integration of small economies into the multilateral trading system, with a focus on improving trade logistics, connectivity, and border processes to enhance their participation in global trade.

**PM- SELF ENUNERATION**

Prime Minister Narendra Modi has completed his self-enumeration for Census 2027. In a social media post, Mr Modi said that this is the first time data

collection is being done through digital means. He added, self-enumeration also empowers the people of the country to self-enumerate their household details. The Prime Minister also appealed to citizens to self-enumerate their household details themselves and participate in the Census process.